# తపస్వి-క్రీడా/సినిమా

తెలుగు దినపత్రిక

( టీ మీడియా అనుబంధం )

2026 JULY 28 మంగళవారం

www.tmedia.net.in


## భారత్‌కు మళ్లీ అగ్రస్థానం




ఇటీవల ఐర్లాండ్, ఇంగ్లండ్ చేతిలో రెండు టీ20 సిరీస్‌లు ఓడి ఈ ఫార్మాట్‌లో అగ్రస్థానాన్ని చేజార్చుకున్న భారత జట్టు.. మళ్లీ అగ్రస్థానానికి దూసుకొచ్చింది. జింబాబ్వే పర్యటనలో సిరీస్‌ను గెలుచుకున్న నేపథ్యంలో శ్రేయస్ అయ్యర్ సేన మళ్లీ టాప్ ప్లేస్‌కు చేరింది.

**టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు**

| బ్యాటర్లు | రేటింగ్ పాయింట్లు |
|---|---|
| 1. ఇషాన్ కిషన్ | 892 |
| 2. అభిషేక్ శర్మ | 858 |

| బౌలర్లు | రేటింగ్ పాయింట్లు |
|---|---|
| 1. అర్జున్ తెలాగే | 716 |
| 2. వరుణ్ చక్రవర్తి | 699 |

## 15 ఏళ్లకే నివ్వెరపరచిన వైభవ్ సూర్యవంశీ




భారత క్రికెట్‌కు మరో ఆణిముత్యం దొరికాడు. కేవలం 15 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ, జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో తన పేలవైన బ్యాటింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షించాడు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 196.10 స్ట్రైక్ రేట్‌తో 151 పరుగులు చేసి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచిన వైభవ్.. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా సొంతం చేసుకున్నాడు. అతడి అద్భుత ప్రదర్శనతో భారత 3-0 తేడాతో జింబాబ్వేను క్లీన్‌స్వీప్ చేసింది.

**వైభవ్ సూర్యవంశీ సాధించిన ఐదు రికార్డులు**

1. 15 ఏళ్లకే అంతర్జా టీ20లో డెబ్యూ
2. టీ20 సిరీస్‌లో అత్యధిక పరుగులు
3. 196.10 స్ట్రైక్ రేట్‌తో సంచలనం
4. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గ్రహీత
5. అత్యంత చిన్న వయసులో రికార్డ్ సాధించిన భారతీయుడు

## మీరా గోల్డ్ తీనమార్




కామన్వెల్త్ క్రీడల నాలుగో రోజు భారత వెయిట్‌లిఫ్టర్లు పతకాల మోత మోగించారు. ఈ క్రీడల్లో హ్యాట్రిక్ స్వర్ణంపై గురిపెట్టిన స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను మరోసారి పసిడితో టోర్నీలో తన ఆధిపత్యాన్ని ఘనంగా చాటిచెప్పగా మణిపూర్‌కు చెందిన యువ క్రీడాకారుడు రిషికాంతా సింగ్ రజతంతో మెరిశాడు. దేశానికి ఒకరోజు రెండు మెడల్స్ అందించడంతో భారత్.. మొత్తంగా 3 పతకాలతో 7వ స్థానంలో నిలిచింది.

**భారత్ పతకాల పట్టిక (4వ రోజు)**


| స్వర్ణం | రజతం | కాంస్యం | మొత్తం | ర్యాంకు |
|---|---|---|---|---|
| 2 | 1 | 0 | మొత్తం: 3 | ర్యాంకు: 7 |

## రాజకీయాల్లోకి ధనుష్ ..



తమిళ స్టార్ హీరో ధనుష్ రాజకీయ రంగప్రవేశంపై మరోసారి ఊహాగానాలు జోరందుకున్నాయి. అభిమానులు కేవలం సినిమా వేడుకలు, ఫ్యాన్ షోలు, ఆడియో లాంచ్‌లకే పరిమితం కాకుండా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. దీంతో ధనుష్ కూడా త్వరలో రాజకీయాల్లోకి అడుగుపెట్టనున్నారనే ప్రచారం తమిళనాట ఊపందుకుంది.

## టాలీవుడ్‌లో సరికొత్త సక్సెస్ మంత్ర..




ప్రస్తుత ఇండస్ట్రీ పరిస్థితి చూస్తుంటే, చిన్న బడ్జెట్ సినిమాల హీరోల నుంచి పాన్ ఇండియా స్థాయి స్టార్ల వరకు అందరూ ఇదే దారిలో ప్రయాణిస్తున్నారు. కథలో ఒక బలమైన మెలిక ఉంటే చాలు, ప్రేక్షకులు ఖచ్చితంగా థ్రిల్ ఫీల్ అవుతారనే డైరెక్టర్ల గట్టి నమ్మకం. తెలుగు సినిమాల్లో క్లైమాక్స్ ట్విస్ట్ అనగానే సగటు ప్రేక్షకుడికి ముందుగా గుర్తొచ్చే సినిమా 'పోకిరి'. దర్శకుడు పూరి జగన్నాధ్ అప్పటి వరకు మహేష్ బాబును ఒక అల్లరి చిల్లరి పోకిరిగా, మాఫియా గ్యాంగ్‌లో ఒక్కడిగా చూపించి.. క్లైమాక్స్‌లో అతను కృష్ణ మనోహర్ ఐపీఎస్ అంటూ ఇచ్చిన ట్విస్ట్‌కు థియేటర్లలో ప్రేక్షకుల బుర్రలు గిర్రున తిరిగిపోయాయి.

## 52 ఏళ్ల వయసులో చిగురించిన ప్రేమ..



ప్రేమకు, పెళ్లికి వయసుతో సంబంధం లేదు.. దీనిని సినిమా ఇండస్ట్రీవాళ్లు కాస్త గట్టిగానే ఫాలో అవుతున్నారు. లేటు వయసులో పెళ్లి చేసుకున్నవారు ఉన్నారు అలాగే చిన్న వయసులో పెళ్లి చేసుకున్న సెలబ్రిటీలు కూడా ఉన్నారు. అంతే కాదు వయసులో తనకన్నా పెద్దవాళ్లను లేదా మరి చిన్న వారిని పెళ్లి చేసుకున్న హీరోయిన్స్ కూడా ఎంతోమంది ఉన్నారు. ఇక ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోయిన్ రూటే సపరేటు. 50ఏళ్లు దాటినా కూడా సింగిల్ గా ఉంటూ రిలేషన్ షిప్స్ తో వార్తల్లో నిలుస్తుంది ఈ అమ్మడు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఆమె మరెవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ.. మలైకా అరోరా.

### ఈ రోజు పంచాంగం

**తిథి** : శుక్ల పక్షం విదియ తేది

**నక్షత్రం** : రోహిణి 20:45 వరకు

**యోగం** : బ్రహ్మ 08:12 వరకు

**కరణం** : బాలవ 07:30 వరకు

### ఈ రోజు ఆరోగ్య సూచన

ప్రతిరోజూ 7-8 గంటలు నిద్రపోవడం, శరీరానికి విశ్రాంతిని ఇస్తుంది. తగిన నీరు తాగడం, తేలికపాటి ఆహారం తినటం ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

### ఈ రోజు చిన్నారి కథ

**గువ్వ మరియు వర్షం**

ఒక చిన్న గువ్వ వర్షంలో తడవకుండా చెట్టు కింద ఆశ్రయం తీసుకుంది. ఓర్పుతో ఉంటేనే ప్రకృతి కూడా మనకు సహాయం చేస్తుంది.



### వాతావరణం

రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం.

**ఉష్ణోగ్రతలు:** 24°C - 33°C